క్లుప్తంగా

దశల వారీగా భూ సమస్యల పరిష్కారం

చందంపేట : ధరణి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న వారి భూ సమస్యలను దశల వారీగా పరిష్కరించనున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పలు గ్రామాలకు సంబంధించిన భూ రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ రాములు, ఆర్ఐ నజీర్ తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

హాలియా : అనుముల మండలంలోని హాలియాలో 165వ పోలింగ్ కేంద్రాన్ని సోమవారం ఓటర్ జాబితా పరిశీలకురాలు నిర్మలాదేవి తనిఖీ చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు, వెలుతురు తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అనుముల మండలంలోని ఓటరు నమోదు దరఖాస్తులు, రికార్డులను తనిఖీ చేశారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, హాలియా తహసీల్దార్ జయశ్రీ, బీఎల్ఓ అధికారులు తదితరులు ఉన్నారు.

హెచ్‌డబ్ల్యూఓ డిప్యుటేషన్‌ను రద్దు చేయాలని ధర్నా

మిర్యాలగూడ అర్బన్ : సూర్యాపేట జిల్లా నుంచి అక్రమంగా డిప్యుటేషన్ ద్వారా వచ్చిన నిడమనూరు ఎస్సీ బాలుర హెచ్‌డబ్ల్యూఓ డిప్యూటేషన్ రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. సోమవారం అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరుతూ ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్‌నాయక్, వీరన్న, న్యూమన్ రాజు, ప్రశాంత్, లోకేశ్, మహేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

మిర్యాలగూడ అర్బన్: వారం రోజుల్లో తమ సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని పేర్కొంటూ ఈ పంచాయతీ ఉద్యోగులు, కంప్యూటర్ ఆపరేటర్లు సోమవారం ఎంపీడీఓ జి.జ్యోతిలక్ష్మికి నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు కె.మౌనిక, నాగేంద్రచారి మాట్లాడారు. కార్యక్రమంలో పి.పృథ్వీ తేజ పాల్గొన్నారు.

సాగుకు 24గంటల విద్యుత్ ఇవ్వాలి

వేములపల్లి: ప్రభుత్వం సాగుకు 24గంటల విద్యుత్ అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని కోఆపరేటివ్ డైరెక్టర్ బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు పల్లా వెంకన్న కోరారు. సోమవారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెంలో సబ్‌స్టేషన్ ఎదుట రైతులతో కలిసి ఆందోళన చేపట్టి మాట్లాడారు. కార్యక్రమంలో నక్క శేఖర్, పుల్లయ్య, చలమల్ల వెంకట్‌రెడ్డి, కొడిదాల నగేష్, గోపాల్‌రెడ్డి, శంకర్, సురేందర్‌రెడ్డి, శంకర్, నాగయ్య, సుధాకర్‌రెడ్డి, చంద్రయ్య, కోటయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి

హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామ శివారులో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్ కోరారు. ఈమేరకు సోమవారం నల్లగొండలోని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇబ్రహీంపేటలోని 15, 16, 17, 68, 72 సర్వే నంబర్లలో ఉన్న ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకొని వాటికి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని ప్రభాకర్ వినతిపత్రంలో పేర్కొన్నారు.

మిర్యాలగూడ బంద్‌కు మాలమహానాడు మద్దతు

మిర్యాలగూడ టౌన్ : ఈనెల 27వ తేదీన జరిగే మిర్యాలగూడ బంద్‌కు మాలమహానాడు సంపూర్ణ మద్దతు ఉంటుందని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి తెలిపారు. సోమవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వసతులు కలిగి ఉన్న మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏడాది నుంచి ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకునీరేత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. పట్టణానికి చెందిన అన్ని వర్గాల వారు, వ్యాపార, విద్యా, వాణిజ్య సంస్థల వారు బంద్‌కు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జయరాజ్, ఉబ్బని రవి, నగేష్ ఉన్నారు.

సదస్సు కరపత్రం విడుదల

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండలో అక్టోబరు 1వ తేదీన జరిగే సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఒక్క రోజు సదస్సు కరపత్రాన్ని సోమవారం స్థానిక మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయం వద్ద కవి, రచయిత కస్తూరి ప్రభాకర్ విడుదల చేసి మాట్లాడారు. ఈ సదస్సుకు మెట్టు రవీందర్, చక్రపాణి, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ నాగేందర్, నర్సింహారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు

- సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : డివిజన్‌స్థాయిలో నిర్వహించే క్రీడలు యువతీ, యువకుల్లో స్నేహ సంబంధాలు పెంపొందించడానికి తోడ్పడుతాయని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మిర్యాలగూడ డివిజన్ స్థాయి 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలోని జ్యోతిరావు పూలే బాలికల స్కూల్‌లో నిర్వహించే డివిజన్ క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులను వెలికితీసేందుకు స్థానికంగా నిర్వహించే క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, కోఆప్షన్ సభ్యులు లింగయ్య, డోమినిక్, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యాలు, వెంకటేశ్వర్లు, ఎంఈఓలు తరి రాము, బాలునాయక్, పీడీ వెంకట్రాంరెడ్డి, ప్రిన్స్‌పాల్ సంధ్యరాణి పీఈటీలు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరత్నం, రాంబాబు, షహీద్, అన్వర్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, విద్యాసాగర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



హాలియాలో జ్యోతిప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

గుర్రంపోడు మండలంలోని మక్కపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 20కుటుంబాలు ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు నారోజు వెంకటాచారి, నారుమళ్ల బిక్షమయ్య, విజయ్‌కుమార్, ప్రవీణ్‌తో పాటు మరికొంత మంది ఉన్నారు. కార్యక్రమంలో గుర్రంపోడు వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ, సర్పంచ్‌లు బద్రి యాదయ్య, బాల మల్లయ్య, మర్రి అనితసైదులు, నాయకులు వెలుగు శంకర్, కామర్ల రాములు, తరి రమేష్, వెంకటేష్, మల్లేష్, యాదయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.



హాలియాలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పూజలు

హాలియా : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల్లో కొలువు దీరిన వినాయకుడికి సామూహిక పూజలు సోమవారం ముమ్మరంగా కొనసాగాయి. ఈ సందర్భంగా సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు చింతల చంద్రారెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి పలు మండపాల్లో స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆయా మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

మంత్రిపై అంగన్‌వాడీల ఆగ్రహం

- మిర్యాలగూడలో దిష్టిబొమ్మ దహనం
- అడ్డుకునేందుకు యత్నించిన పోలీసులు

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ యూనియన్ నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చలు జరపకుండా జాప్యం చేస్తున్న రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యావతి రాథోడ్ వైఖరిపై అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశఋరు. సోమవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జేఏసీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో మంత్రి దిష్టిబొమ్మతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా.. వన్ టౌన్ పోలీసులు అడ్డుకుని మంటలను చల్లార్చారు. అనంతరం అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయం వద్ద సాగుతున్న సమ్మెను ఉద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.సయీద్, సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి మాట్లాడుతూ 15 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డురంగా ఉందన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తక్షణమే అంగన్‌వాడీలను



మిర్యాలగూడ టౌన్ : దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుంటున్న కానిస్టేబుల్

చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగానాయక్, వెంకన్న, అంగన్‌వాడీలు తూడి అరుణ, బైరెడ్డి రాణి, జూలకంటి మల్లేశ్వరి, ప్రమీల, సూచిత, భాగ్యమ్మ, గుత్తా రాణి, వజ్రమ్మ, ఝాన్సీ, శ్రీదేవి, రామాంజమ్మ, లక్ష్మి, భాగ్యమ్మ, సైదాబి, బేగం, లక్ష్మమ్మ, సుజాత, సునీత, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

హాలియా : శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించకుండా సచ్చిన తర్వాత బొంత ఖర్చులకు మాత్రమే పెంచుతామని శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడాన్ని ఖండిస్తూ సీఐటీయూ, అంగన్‌వాడీ ఉద్యోగులు సోమవారం హాలియా పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో మంత్రి సత్యవతి రాథోడు దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.

భూ క్రమబద్ధీకరణ నిబంధన ఉల్లంఘన

- మార్కెట్ ధర ప్రకారం డబ్బు చెల్లించని దరఖాస్తుదారు
- కుక్కడంలో ఇంటి స్థలం స్వాధీనానికి రెవెన్యూ అధికారుల యత్నం

మాడుగులపల్లి : ప్రభుత్వ స్థలం క్రమబద్ధీకరణకు జీఓ 59 ప్రకారం మార్కెట్ ధర చెల్లించని వ్యక్తి ఇంటి స్థలాన్ని రెవెన్యూ అధికారులు సోమవారం స్వాధీనం చేసుకునేందుకు యత్నించారు. వివరాలివి.. మండలంలోని కుక్కడం గ్రామానికి చెందిన నకిరేకంటి సూరయ్య ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకొని ఉంటున్నాడు. జీఓ 59 ప్రకారం గతంలో స్థలం క్రమబద్ధీకరణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. నిబంధన మేరకు స్థలం మార్కెట్ ధర ప్రకారం ప్రభుత్వానికి రూ. 5,85,000 చెల్లించాల్సి ఉండగా చెల్లించలేదు. రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో తహసీల్దార్ ఆదేశాల ప్రకారం



దరఖాస్తుదారుడి ఇంటి వద్ద ట్రాక్టర్ డోజర్‌తో రెవెన్యూ సిబ్బంది

సోమవారం రెవెన్యూ సిబ్బంది ట్రాక్టర్ డోజర్‌తో ఇంటిని నేలమట్టం చేసి స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు వెళ్లారు. డబ్బు చెల్లించేందుకు దరఖాస్తుదారుడు రెండు రోజుల సమయం కోరడం అధికారులు అంగీకరించారు. గడువులోగా డబ్బు చెల్లించకుంటే నిబంధన మేరకు స్థలాన్ని స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన గోవింద్‌యాదవ్



మంత్రి కేటీఆర్‌ను కలిసిన గోవింద్‌యాదవ్

చందంపేట : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, చందంపేట మాజీ ఎంపీపీ ఏడుపుల గోవింద్‌యాదవ్ సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ స్థితిగతులను మంత్రికి వివరించినట్లు ఆయన తెలిపారు.

ఈ-కేవైసీ త్వరగా పూర్తి చేయాలి

మాడుగులపల్లి: రేషన్‌కార్డు లబ్ధిదారుల ఈ-కేవైసీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ జమీరొద్దీన్ రేషన్ డీలర్లను ఆదేశించారు. మాడుగులపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో రేషన్ డీలర్లు, ఆర్ఐలు అక్తర్ అలీ, రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-కేవైసీ తప్పనిసరి

చందంపేట : రేషన్ కార్డుదారులు విధిగా ఈ-కేవైసీ నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ రాములు పేర్కొన్నారు. సోమవారం చందంపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ లబ్ధిదారులంతా ఈ-కేవైసీ నమోదు చేయించుకోవాలని సూచించారు.

చింతపల్లి : తెల్ల రేషన్‌కార్డును కలిగి ఉన్న ప్రతి



రేషన్ డీలర్లతో మాట్లాడుతున్న తహసీల్దార్ జమీరొద్దీన్

ఒక్కరూ తప్పనిసరిగా ఈ-కేవైసీ నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ శంషొద్దీన్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో రేషన్ డీలర్లకు ఈ-కేవైసీ నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ సీఎస్ హబీబ్, ఆర్ఐ యాదయ్య, రేషన్ డీలర్లు పంబలి వెంకటయ్య, మారయ్య, పద్మ, గోవర్ధన్, యాదగిరి, నాగమణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ: ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు మాలోతు వినోద్‌నాయక్ కోరారు. దామరచర్ల మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న ఆశా కార్యకర్తలకు సోమవారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో మహేశ్వరి, దయానంద్, నాయకులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు సమ్మె చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు బండారి కళావతి, సంధ్య, సుజాత, ఉషారాణి, భాగ్యమ్మ, జానకమ్మ, నాగేంద్రమ్మ, భవాని, బంగారి, శాంతి, సావిత్రి, రోజాబాయ్, జయమ్మ, కళావతి, పద్మ, నాగలక్ష్మి, నాగమణి, లక్ష్మి, ఝాన్సీపాల్గొన్నారు.

వేములపల్లి: ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ కోరారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సమ్మె చేస్తున్న ఆశా కార్యకర్తలకు



దామరచర్లలో సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లు

ఆయన సంఘీభావం తెలిపి మట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కోడిరెక్క వెంకన్న, ఆశాలు విఘ్నేశ్వరి, సుజాత, పాల్గొన్నారు.

దేవరకొండ : వైద్య ఆరోగ్య శాఖలో అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో నల్లా వెంకటయ్య, నాగటి నాగరాజు, బిజిలి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెరిక సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా వెంకటరమణ

నిడమనూరు: మండలంలోని ఇండ్లకోటయ్యగూడేనికి చెందిన అంకతి వెంకటరమణను పెరిక సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మదా లింగయ్య సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంకతి వెంకటరమణ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పెరిక కులస్తుల సమస్యల పరిష్కారానికి, ఐక్యతకు కృషిచేస్తానని అన్నారు. అంకతి వెంకటరమణ గతంలో నిడమనూరు ఎంపీపీగా, మిర్యాలగూడ మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా పనిచేశారు.

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

త్రిపురారం : అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తూ ముందుకు సాగుతున్నట్లు ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ దనావత్ బారతీ తెలిపారు. సోమవారం త్రిపురారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ. 4.30 లక్షలతో అదనపు హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శంకర్ నాయక్, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చి రెడ్డి, ఎంపీటీసీ చిలుముల బుచ్చమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, యూత్ అధ్యక్షుడు పీటీ రవి పాల్గొన్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు నివాళి



దేవరకొండ : నివాళులర్పిస్తున్న నాయకులు

దేవరకొండ : బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. కార్యక్రమంలో గుండాల అంజయ్య, రెడ్డి శంకర్, గాజుల మురళి, బెజవాడ శేఖర్, భాస్కర్, బిచ్యానాయక్, సహదేవ్, సైదులు, చండీశ్వర్ తదితరులున్నారు.

పెద్దవూర : దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకురాలు కంకణాల నివేదితారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీన్ దయాళ్ గొప్ప ఆర్థిక,తత్వవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నరసింహ, శంకర్, ప్రవీణ్, తుంగరాజు, సురేష్, సైదులు, నాగరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చింతపల్లి : చింతపల్లి మండల కేంద్రంలో సోమవారం పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడుతూ రాజకీయాల్లో మానవతా దృక్పథం ఉండాలని సూచించిన మహానీయుడు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు. కార్యక్రమంలో శివర్ల రమేశ్‌యాదవ్, మోర వెంకటరమణ, బొడ్డు మహేశ్, సతీష్, కుందేళ్ల శ్రీనివాస్, కొప్పుల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



పెద్దదేవులపల్లి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో కలిసి పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితుడు రాసకచ్చుల బిక్షం అనారోగ్యంతో మృతి చెందాడు. బిక్షం కుటుంబం పేదరికంలో ఉందని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు పోగు చేసిన రూ.22 వేలు సోమవారం బిక్షం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబటి నాగరాజు, కోళ్ల సైదులు, శ్రీనివాస్, అంబటి సతీష్, కడియం సైదులు, మహేష్ పాల్గొన్నారు.

చందంపేట : మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన నోముల వెంకటేశ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆటో నడుపుతూ జీవనం సాగించే వెంకటేశ్ అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. దీంతో స్పందించిన హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బాధిత కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అన్వేశ్‌రెడ్డి, నరేశ్, సాయిచంద్ర, రిషి, అంజి, మణిదీప్, రమేశ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. సోమవారం మన ఊరు – మన ప్రభుత్వం –మన పథకాలు కార్యక్రమంలో భాగంగా పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంతో పాటు చిల్కమర్రి, అంగడిపేట, మేడారం, మల్లాపురం, యల్లాపురం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంస్కరణలు, పథకాల కారణంగా వ్యవసాయం పండుగలా మారిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ సరితానర్సింహ, ఏడుకొండల్‌యాదవ్, ముత్యంరావు, సర్పంచ్‌లు గోర్ల సైదమ్మశ్రీనివాస్, అంజిరెడ్డి, బన్సీలాల్, తదితరులున్నారు.

టీఎస్‌పీఎస్‌సీ బోర్డును వెంటనే రద్దు చేయాలి

మిర్యాలగూడ : పోటీ పరీక్షల నిర్వహణలో విఫలమవుతున్న టీఎస్‌పీఎస్‌సీ బోర్డును వెంటనే రద్దు చేయాలని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీఎస్‌పీఎస్‌సీలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నా ప్రభుత్వానికి పట్టింపులేదన్నారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 13వేల మెగా డీఎస్సీని ప్రకటించాలన్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ అనేక హామీలు ఇచ్చి వాటిని అమలుపరచకపోగా తిరిగి కొత్త హామీలను తీసుకొచ్చి ప్రజలను మోసం చేయడానికి చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సికిందర్, బాలాజీనాయక్, ఇమ్రాన్, అశోక్, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

కొండమల్లేపల్లి : ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి మండలంలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామంలో బాపూజీనగర్ సమీపంలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 202లో గృహ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ జీఓ 84ప్రకారం ప్రభుత్వానికి రుసుం చెల్లించిన తర్వాత అనుమతులు వచ్చాకే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట తహసీల్దార్ దివ్యరెడ్డి, ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కారును ఢీకొట్టిన లారీ

కొండమల్లేపల్లి: కారును వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. ఈ ఘటన కొండమల్లేపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 167వ నంబర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన నలుగురు వ్యక్తులు కారులో నాగార్జునసాగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి హైదరాబాద్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో చిన్నఅడిశర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 167వ నంబర్ జాతీయ రహదారిపై మిర్యాలగూడ నుంచి జడ్చర్లకు వెళ్తున్న లారీ వెనుక నుంచి వచ్చి కారును ఢీకొట్టడంతో పక్కనే ఉన్న డివైడర్ పైకి ఎక్కింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురికి ఎలాంటి గాయాలు కాలేదు. కాగా కారు ముందుభాగం ధ్వంసమైంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి

మాడుగులపల్లి : ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని, తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు సూచించారు. మాడుగులపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం ఆయన పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. రామరాజును శాలువాతో సత్కరించారు.

యువ సిరీస్ ట్రోఫీకి ఎంపిక

పెద్దవూర: తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 27 వరకు జరుగనున్న కబడ్డీ యువ సిరీస్ ట్రోఫీకి పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన క్రీడాకారులు దుగ్యాల సాయికిరణ్, కుంటిగోర్ల కోటేష్ ఎంపికైనట్లు కోచ్ పి. సత్యనారాయణయాదవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ బాధితుడికి అప్పగింత

అడవిదేవులపల్లి: తిరుమలగిరి(సాగర్) మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన సీహెచ్. సతీష్‌కుమార్ అడవిదేవులపల్లి మండలంలోని మొల్కచర్ల గ్రామంలో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతో పో లీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఆ సెల్‌ఫోన్‌ను కనిపెట్టి సోమవారం సతీష్‌కుమార్‌ను పో లీస్ స్టేషన్‌కు పిలిచి అతడికి అప్పగించారు. బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు.

కరాటే పోటీల్లో ప్రతిభ

హాలియా : సిద్దిపేటలో ఈ నెల 24న నిర్వహించిన జాతీయస్థాయి షొటోఖాన్ కరాటే పోటీల్లో హాలియా పట్టణంలోని కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు కరాటే మాస్టర్ సైదులు తెలిపారు. అదే విధంగా విద్యార్థి హిమవంత్ ద్వితీయ బహుమతి సాధించి వెండి పతకం పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ లక్ష్మారెడ్డి అభినందించారు.

రైతు బంధు సమితి సభ్యుడిగా శ్రీనివాస్‌రెడ్డి

త్రిపురారం : రైతు బంధు సమితి జిల్లా సభ్యుడిగా

సంక్షిప్త సమాచారం

మండల కేంద్రానికి చెందిన అనుముల శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా అనుముల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

సాగర్ గురుకుల విద్యార్థులకు బహుమతులు

నాగార్జునసాగర్: దేవరకొండ మండలంలోని కోల్ ముంతలపహాడ్‌లో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో నాగార్జునసాగర్ గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ రజనీకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 400 మీటర్ల పరుగు పందెంలో సురేష్ మొదటి బహుమతి, 800 మీటర్ల పరుగు పందెంలో బాలకృష్ణ ద్వితీయ బహుమతి, డిస్కస్ త్రోలో యుగేందర్ తృతీయ బహుమతి సాధించినట్లు ఆయన తెలిపారు.

కలెక్టర్‌కు వినతి

కొండమల్లేపల్లి : మండలంలోని గుర్రపుతండా గ్రామపంచాయతీ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాలు మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రమావత్ సేవానాయక్ సోమవారం కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత భవనం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే నూతన భవనాలను మంజూరు చేయాలని కోరారు.

ఎస్ఐకి సన్మానం

త్రిపురారం : మండల నూతన ఎస్ఐగా వీరశేఖర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. దీంతో సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు ఎస్ఐను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చి రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ మట్టయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, అనుముల వెంకట్ రెడ్డి, సలికంటి బాలకృష్ణ, ఆలంపల్లి జానయ్య, పీటీ రవి, సోషల్ మీడియా కన్వీనర్ వేణు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మాడుగులపల్లి : మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ఆ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు షేక్ కరీమున్నీసా బేగం కోరారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి కార్మికులతో కలిసి ఆమె సమ్మె నోటీసు అందించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్, మధ్యాహ్న భోజన కార్మికులు రేణుక, నీలమ్మ, యాదమ్మ, నాగమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం, క్రీడా పోటీలు

మిర్యాలగూడ అర్బన్ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా అవంతీపురం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం రంగోలి చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీలను ఎంపీడీఓ జి.జ్యోతిలక్ష్మి సందర్శించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్‌రావు, వీరారెడ్డి, కె.సీతారామరావు, అధికారి కె.నరసింహారావు, గాయత్రి, పాల్గొన్నారు.